
5th ANNIVERSARY YEARS
నార్మల్ డెలివరీలకే ప్రాధాన్యత ఇస్తున్న
Belief HOSPITALS
(An Innovative Cure)
Axis బ్యాంక్ ఎదురుగా, వైరారోడ్, ఖమ్మం.
✆ : 7032263939, 9948472099, 08742-298299
2 తెలుగు రాష్ట్రాలలో వేలాది మంది
మాతృమూర్తుల ఆకాంక్షలకు ప్రతిరూపం...
5 సం॥లుగా సహజ కాన్పులకు అత్యంత
ప్రాధాన్యతనిస్తున్న అగ్రగామి తల్లీపిల్లల హాస్పిటల్...
"బిలీఫ్ హాస్పిటల్స్" 5వ వార్షికోత్సవం
సందర్భంగా మరిన్ని సౌకర్యాలతో, మరింత శ్రద్ధతో
సేవలందించటానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా
ఉంటామని తెలియజేయుటకు సంతోషిస్తూ...
5 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Dr. M. ROHIT
MS, MCH
Urologist and Andrologist
Laser, Laparoscopic Surgeon
Diploma in Advanced Laparoscopic,
Urological Surgery
(Strasbourg University, France)
కిడ్నీ వైద్య నిపుణులు
Dr. M.B. SRUTHI MUVVA
MS (OBG), DNB,
MRCOG (London, UK)
Fellowship in Reproductive
Medicine & Clinical Embryology
(Monash IVF, Australia)
SRI SHIVA SAI ADS/9052040909

# రైతుల పక్షాన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు

- ఎమ్మెల్సీ అధ్యక్షులు తాతా మధుసూదన్

3వ పేజీలో..



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
గురువారం 24, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం
# కార్యాలయం ప్రారంభం

- ముఖ్య అతిథిలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని మమత హాస్పిటల్ రోడ్‌లో గల లకారం ట్యాంక్బండ్ వద్ద బుధవారం ఆ సంఘం రాష్ట్ర జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మరియు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ల చేతుల మీదుగా ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది . ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మిగతా 3లో..





## అర్హులైన జర్నలిస్టుందరికీ
# ఇళ్లస్థలాలు ఇవ్వాలి

- సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా కార్యవర్గ సమావేశం
- ఐజెయులో చేరనున్న 150 మంది జర్నలిస్టులు
- సిఎం అనాలోచిత వ్యాఖ్యల్ని ఖండిస్తున్నాం
- టియూడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అర్హులైన జర్నలి స్టుందరికీ ఇళ్లు , ఇళ్లస్థలాలు ఇవ్వాలని టియూ డబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాం నారాయణ డిమాండ్ చేశారు . ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షా న నికరంగా నిలబడే ఐజెయులో ఇటీవల పలువురు సీనియర్ జర్నలిస్టులు చేరారని, వారందరికీ స్వాగతం పలుకుతున్నామని పేర్కొ న్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో జరిగే జిల్లా కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో సుమారు 150 మంది మిగతా 3లో..



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం ప్రారంభం



(మొదటిపేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ రాజ్యాధికారంలో సమానమైన వాటా కోసం 40 సంవత్సరాలుగా ఉద్యమాలు చేస్తున్నామని , ఇప్పటికీ బీసీలకు సరైన ప్రాధాన్యత రావడంలేదని అన్నారు . ఒంట్లో చివరి రక్తపు బొట్టు వరకు బీసీ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు . పువ్వాడ అజయ్ మాట్లాడుతూ ఖమ్మంలో తన గెలుపులో ప్రతిసారి బీసీలు ముందుండి నడిపించాలని వారికి ప్రతి విషయంలో నేను మొదటి మొదట ప్రాధాన్యత ఇస్తానని అన్నారు . త్వరలో బిసి భవన్ ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.జె.సి కృష్ణ , సుడా చైర్మన్ బచ్చు విజయ కుమార్ , బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు , జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి , యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నీలం వెంకటేష్ , వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ , వేముల రామకృష్ణ , యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి , యమా రవి , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నాయకురాలు మహిళా విభాగం శ్రీమతి సుగుణ, యువజన విభాగం నాయకులు కాసాని బ్రహ్మం , శ్రీశ్రీ , రెడ్డి మల్ల వెంకటేశ్వరరావు, రాకేష్ దత్త తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టుందరికీ

# ఇళ్లస్థలాలు ఇవ్వాలి



(మొదటిపేజీ తరువాయి..)

జర్నలిస్టులు చేరనున్న ట్లు తెలిపారు . వారందరికీ స్వాగతం పలుకుతున్నావున్నారు. సంఘం ఏర్పడిన నాటి నుండి నేటి వరకూ జర్నలిస్టుల సవుస్యలపై ఐజెయూ పోరాడి పరిష్కరించామని అన్నారు . ఖమ్మంలో ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు కృషి చేసిన మంత్రి పువ్వాడకు ధన్యవాదాలు తెలిపారు . ఇదే విధంగా ఉమ్మడి జిల్లాలోని అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఇప్పటికే ఐజెయూ పోరాడిందని, రాబోయే కాలంలోనూ పోరాడుతుందని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లోనూ తమ సంఘం ప్రతినిధులు స్థానిక ఎంఎల్ఏలను కలిసి వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. అక్రిడేషన్లు, హెల్త్‌కార్డులు తదితర సౌకర్యాలన్నీ తమ సంఘం పోరాటంతోనే విలేకర్లకు అందాయున్నారు. ఖమ్మంలో ప్రెస్‌క్లబ్ నిర్మాణం తమ సంఘం కృషి ఫలితంగానే ఏర్పడిందన్నారు . విశాలైమెన ప్రెస్‌క్లబ్ నిర్మాణం కోసం రాబోయే కాలంలో ఐజెయు కృషి చేస్తుందన్నారు . ఈ నెల 20న హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్ లో జరిగిన సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేష్నన్ ఏర్పడిందని , ఈ సందర్భంగా వేసిన కన్వీనింగ్ కమిటీలో మన జిల్లా నుండి సీనియర్ జర్నలిస్టులు ఎన్.వెంకట్రావ్‌కు, ఖదీర్‌కు చోటు లభించిందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో పూర్తి కమిటీని వేసేందుకు రాష్ట్ర కమిటీ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల పట్ల సిఎం కేసీఆర్ చేసిన అనాలోచిత వ్యాఖ్యలను ఖండించారు . ఈ సందర్భంగా ఐజెయులో చేరిన సీనియర్ జర్నలిస్టులు ఖదీర్ , నాగేందర్‌రెడ్డి , సాగర్ , కెవి, యాకేష్, సంతోష్ , పెంద్ర అంజయ్యలను అభినందించారు. అనంతరం హిందూ ఫొటోగ్రాఫర్ గోటు నాగేశ్వరరావుకు ఐజెయూ సభ్యత్వమును అందించారు . ఈ కార్యక్రమంలో టియూడబ్ల్యూజె(ఐజెయు) జాతీయ కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి , రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ , జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు , ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాసరావు , కనకం సైదులు , యూనియన్ నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాసరావు , కోశాధికారి రాయుల బసవేశ్వరరావు , ప్రెస్‌క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి , కోశాధికారి నామా పురుషోత్తం , జిల్లా నాయుకులు జనార్దనాచారి , వేణు , మధులత , మేడి రవ్నేష్ , పి. సత్యనారాయణ , కళ్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.



## ఉత్తమ విద్యార్థులకు

# చేయూత

## పిఎస్ఆర్ ట్రస్టు తరుపున ఆర్థిక సాయం

ఖమ్మం అర్బన్, కెరటం న్యూస్

ప్రతిభ కలిగిన ఉత్తమ విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున చేయూతనందించడం అభినందనీయమని ఆర్సి జి. జ్యోతి తెలిపారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు తరుపున ఎన్టి రాయపూర్లో సీటు సాధించిన గుగులోత్ లావణ్య, కెయు క్యాంపస్లో ఇంజనీరింగ్ సీటు సాధించిన వల్లపు సిరివెన్నెలకు ఒక్కొక్కరికి రూ. 15 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. బుధవారం రఘునాథపాలెం శారద కళాశాల ప్రాంగణంలో గల దానవాయిగూడెం బిసి గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య ఆర్సవా జి. జ్యోతి, ప్రిన్సిపాల్ పంజా మాధవి చేతుల మీదుగా లావణ్య, సిరివెన్నెలకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్సివో మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులకు పిఎస్ఆర్ ట్రస్టు అందిస్తున్న ప్రోత్సాహం మరువ లేనిదన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ట్రస్టు చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డుకాకూడదని తమ ట్రస్టు తరుపున చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని తెలిపారు. ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయపడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సామాల నర్మద, ఉపాధ్యాయులు నాగమణి, విజయనిర్మల, స్వప్న, సుజాత, రమాదేవి, దివ్య స్పందన, శిరీష, నూర్జహాన్, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పక్షాన సీఎంకు ధన్యవాదాలు

- **ఎమ్మెల్సీ అధ్యక్షులు తాతా మధు**

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

రైతుబంధు సంపూర్ణం. 11వ విడతలో రూ.7624.74 కోట్లు రైతుల ఖాతాల్లోకి జమచేసి, 68.99 లక్షల మంది రైతులకు చెందిన 1.52 కోట్ల ఎకరాలకు పంపిణీ చేసినందుకు గాను సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రైతు బంధులో అత్యధికం నల్లగొండ జిల్లాలో 5 లక్షల 8756 మంది రైతులకు రూ.609.67 కోట్లు జమచేయగా, అత్యల్పం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 35,879 మంది రైతులకు రూ.33.60 కోట్లు జమచేసినట్టు అయన గుర్తు చేశారు. తెలంగాణలో రైతును రాజును చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ముందుకు సాగుతున్నారుని సీఎం కేసీఆర్ ను కీర్తించారు. ఎన్ని ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ పూర్తి చేసిన గొప్ప నాయకుడు, రైతు భాందవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. రైతుబంధు మొదలుపెట్టినప్పుడు ఎన్నికల కోసం అని కొందరు విమర్శించారనీ, నిరాటంకంగా 11వ విడత రైతుబంధు విజయవంతంగా పూర్తిచేస ఇప్పటి వరకు మొత్తం రూ.72,815.09 కోట్లు నేరుగా రైతుల ఖాతాలలోకి వేయటం స్వంతంత్ర భారత చరిత్రలో ఒక రికార్డు అని స్పష్టం చేశారు. అన్నదాతల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అన్నం పెట్టే అన్నదాతకు ఆసరాగా నిలవాలన్నదే కేసీఆర్ తపన అని అన్నారు. దేశంలో ఉచిత కరంటు, సాగునీళ్లు, రైతుబంధు, రైతుభీమా పథకాలతో పాటు వంద శాతం పంటలు కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఖమ్మం జిల్లా రైతాంగం పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు.

# నమ్మకానికి చక్కని చిరునామా బిలీఫ్ హాస్పిటల్స్




## దక్షిణ భారతదేశంలో అగ్రశ్రేణి వైద్యశాల

- రాష్ట్ర ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త అవార్డు గ్రహీత మేడంపూడి రమాజ్యోతి సారథ్యంలో..
- సంతాన సాఫల్యత, యూరాలజీ విభాగంలో తిరుగులేని జైత్రయాత్ర
- మొట్ట మొదటి సారిగా పోలోస్కోపీ, సిండిల్ ఇమేజింగ్ సిస్టమ్ కలిగి ఉన్న హాస్పిటల్
- నేడు బిలీఫ్ హాస్పిటల్ వార్షికోత్సవం



వనం నాగయ్య, కెరటం న్యూస్

సంతానం లేని దంపతులకు ఒక అద్భుత అవకాశం.. మీ పిండం ఎదుగుదలను మీరు వీడియో ద్వారా చూడాలని ఆశపడుతున్నారా..? ఇప్పుడు మీకు ఆ అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది ఖమ్మంలోని బిలీఫ్ హాస్పిటల్స్. తన పేరులోనే నమ్మకం అనే ఓ ప్రత్యేకతను చాటుకున్న బిలీఫ్ హాస్పిటల్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సంతానసాఫల్య కేంద్రంగా విరాజిల్లుతోంది. సంతానం లేక నిస్సత్తువగా జీవితాన్ని నెట్టుకొస్తున్న దంపతుల పాలిట వరంలా మారి..వారికి సంతాన భాగ్యం కలిగించి, వారి కుటుంబంలో ఆనందపు జల్లులు కురిపిస్తోంది. వివిధ కారణాలతో సంతానం లేక సమాజంలో అవమానకరంగా భారంగా ఫీలవుతున్న ఎందరికో బిలీఫ్ హాస్పిటల్స్‌లో ఐవీఎఫ్ ద్వారా సంతాన భాగ్యం కలిగి ఆనందంగా గడుపుతున్నారంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త అవార్డు గ్రహీత మేడంపూడి రమాజ్యోతి(చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్) సారథ్యంలో బిలీఫ్ హాస్పిటల్ దక్షిణ భారతదేశంలోనే తిరుగులేని జైత్రయాత్రను కొనసాగిస్తూ అగ్రశ్రేణి హాస్పిటల్‌గా కీర్తి గడిరచింది. లండన్, (యూకే)లాంటి దేశాల్లో సంతాన సాఫల్యతలో హై అడ్వాన్స్ వైద్య విద్యను పూర్తిచేసి, అపార అనుభవంతో బిలీఫ్‌లో సేవలు అందిస్తున్న డా. శృతి ముమ్వ, ఫ్రాన్స్‌లాంటి దేశాల్లో అధునాతన కిడ్నీ సంబంధిత వైద్య విద్యలో అత్యుత్తమ శిక్షణ పొందిన సీనియర్ వైద్యులు డా. రోహిత్ ముమ్వ ఇక్కడ ప్రధానంగా తమ సేవలు అందిస్తున్నారు. వీరితో పాటు గైనకాలజీ, పీడియాట్రిక్, యూరాలజీ, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్, అనెస్తీషియా విభాగాల్లో నిపుణులైన వైద్యులు అన్ని వేళలా అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందిస్తున్నారు.

5వ పేజీలో..

# నమ్మకానికి చక్కని చిరునామా

# బిలీఫ్ హాస్పిటల్స్





## నమ్మకానికి చిరునామా బిలీఫ్ హాస్పిటల్స్..

బిలీఫ్ హాస్పిటల్స్ తన ప్రస్థానంలో ఇప్పటికే ఎన్నో మైలు రాళ్లను అధిగమించి ఏకంగా దక్షిణ భారతదేశంలోనే సంతాన సాఫల్య కేంద్రంగా విరాజిల్లుతోంది. ప్రముఖ సంతాన సాఫల్య వైద్య నిపుణురాలు డా.శృతిముప్వ ఆధ్వర్యంలో ఇప్పటికే అనేక మంది సంతానభాగ్యం కలిగిఉన్నారు. ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటి సారిగా పిండం ఎదుగుదలను మొదటి క్షణం నుండే చివరి క్షణం వరకూ (బ్లాస్టోసిస్ట్) వరకూ, టైమ్ లాప్స్ అధునాతన మెషిన్ మీడియో ద్వారా చూసుకునే అద్భుతమైన అవకాశం కలిగిఉన్న ఏకైక హాస్పిటల్‌గా బిలీఫ్ ప్రత్యేకత కలిగి ఉంది. సంతానసాఫల్యతలో పోలోస్కోపీ, స్పిండిల్ ఇమేజింగ్ సిస్టమ్, లేజర్ హ్యాచింగ్, పీజీడీ, పీజీఎస్, ఫ్రీజింగ్, ఐఎంఎస్ఐ, ఐవీఎఫ్, ఐసీఎస్ఐ, ఐవీఎం, పోలార్ బాడీ బయాప్సీ, మాడ్యులర్ ఐవీఎఫ్ ల్యాబ్, మాడ్యులర్ ఐవీఎఫ్ థియేటర్ తదితర సౌకర్యాలతో అందరికీ బ్లాస్టోకాస్ట్ ట్రాన్స్‌ఫర్ (ఐదవ రోజు పిండం గర్భ సంచిలోకి ప్రవేశ పెట్టడం) 70శాతం వరకూ సక్సెస్ రేటును సాధిస్తున్న హాస్పిటల్‌గా బిలీఫ్ తిరుగులేని నమ్మకాన్ని సంపాదించుకుంది. అందుకే వివిధ రాష్ట్రాలనుండి ఖమ్మంలోని బిలీఫ్ హాస్పిటల్‌కు సంతాన భాగ్యం కోసం తరలివస్తున్నారు. నమ్మకంతో వచ్చి పండంటి బిడ్డతో ఆనందంగా తిరిగి వెళుతున్నారు.

## అడ్వాన్స్‌డ్ కిడ్నీ సెంటర్ బిలీఫ్ హాస్పిటల్స్..

యూరాలజీ విభాగంలో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న డా.రోహిత్ ముప్వ(ఎంఎస్, ఎం సీహెచ్) యూరాలజిస్టుగా బిలీఫ్ హాస్పిటల్స్‌లో తన వైద్య సేవలు అందిస్తున్నారు. యూరాలజీ విభాగంలో వైద్య సేవలు పొందాలనుకునే వారికి ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. లేజర్, లాప్రోస్కో పిక్ సర్జన్‌గా అన్ని రకాల కిడ్నీ సమస్యల పరిష్కారానికి ఏకైక చిరుమాగా బిలీఫ్ హాస్పిటల్ విరాజిల్లుతోంది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రాళ్లను కోత, కుట్టు, రంధ్రం లేకుండా లేజర్ సాయంతో తొలగించే అధునాతన మిషన్లు కలిగి ఉండటం విశేషం. దీని ద్వారా ఇన్‌ఫెక్షన్లు కూడా వచ్చే అవకాశం లేదు. కిడ్నీ డ్యామేజ్‌ను తగ్గించడం, కాస్మొటిక్ వైద్యం, 24గంటలలో ఇంటికి వెళ్లే అవకాశం, 24గంటల తరువాత యదావిధిగా అన్ని పనులు చేసుకునే అవకాశం ఉందని హాస్పిటల్ మేనేజ్‌మెంట్ తెలిపింది. ఆపరేషన్ లేకుండా కీ హోల్ ద్వారా మూత్రపిండంలోని రాళ్లను లేజర్ పద్దతిలో తొలగించడం, అపరేషన్ లేకుండా మూగ్రనాళంలోని రాళ్లను లేజర్ పద్దతిలో తీసివేయుట, మూత్ర నాళములను స్కోపు ద్వారా పరీక్షించి దానిలోని అడ్డంకులను లేజర్ పద్దతి ద్వారా తొలగించడం బిలీఫ్ హాస్పిటల్ ప్రత్యేకత.

## ప్రోస్టేట్ గ్రంథి సమస్యకు చెక్..

బిలీఫ్ హాస్పిటల్స్‌లో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రోస్టేట్ గ్రంథిని లేజర్ పద్ధతిలో తీయడం, రక్తస్రావం లేకుండా, పెద్ద గ్రంథిని సులువుగా తీయడం, షుగరు, బీపీ, గుండె జబ్బులు ఉన్నవారికి సురక్షితమైన పద్ధతి, కరెంట్ శరీరంలో ప్రసరించకుండా ఒకటి రెండు రోజుల్లోనే పేషెంట్ ఇంటికి వెళ్లేలా ఆధునిక వైద్యం అందుబాటులో ఉంది. ల్యాపరోస్కోపిక్ కిడ్నీ సర్జరీల విషయంలో కోత, కుట్టులేకుండా సమస్య ఉన్న కిడ్నీని, మూత్రనాళములను లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా చికిత్స అందిస్తున్నారు.

## సంతాన సాఫల్యత, కిడ్నీ బిభాగంలో అత్యుత్తమ వైద్య సేవలందిస్తున్నాం: మేడంపూడి రమాజ్యోతి

### (బిలీఫ్ హాస్పిటల్స్ ఎండీ, ఖమ్మం)



**ఖమ్మం బిలీఫ్ హాస్పిటల్స్‌లో** సంతాన సాఫల్యత, కిడ్నీ, పీడియాట్రిక్, గైనకాలజీ, తదితర విభాగాల్లో ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నా మని బిలీఫ్ హాస్పిటల్ ఎండీ తెలంగాణ రాష్ట్ర ఉత్తమ మహిళా పారిశ్రామిక వేత్త అవార్డు గ్రహీత మేడంపూడి రమాజ్యోతి తెలిపారు. వ్యాపార ధోరణి కాకుండా సేవా భావంతో తమ హాస్పిటల్ ప్రజలకు మరింతగా చేరువ అవుతోందన్నారు. రెండు తెగులు రాష్ట్రాలతో పాటు వేర్వేరు రాష్ట్రాలనుండి సంతాన భాగ్యం కోసం, కిడ్నీ తదితర సమస్యలకు వైద్యం పొందేందుకు గాను తమ హాస్పిటల్‌ను సంప్రదిస్తున్నారని ఆమె తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అగ్రశ్రేణి హాస్పిటల్‌గా అన్ని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని రమాజ్యోతి తెలిపారు.


